

## మంత్రి కొండా సురేఖను కలిసిన
# నరకాసుర వధ ఉత్సవ కమిటీ

- ఉత్సవ విజయవంతానికి ప్రభుత్వ సహకారం అందించండి
- మంత్రిని కోరిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి

2 లో..

ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 12-10-2025 పేజీలు : 6

# కమలం కామ్

హైదరాబాద్, అక్టోబరు 11
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడుతుంది. కానీ బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. అసలా విషయంలో ఒక క్లారిటీ ఉందో లేదో కూడా బయటికి తెలియడం లేదు. అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నాయకులతో కమిటీ వేసి అభిప్రాయ సేకరణ కూడా చేసింది పార్టీ రాష్ట్ర నాయకత్వం. ఈ క్రమంలో త్వరలోనే ముగ్గురు పేర్లతో రాష్ట్ర ఎన్నికల కమిటీ కేంద్ర పార్టీకి లిస్ట్ పంపబోతోందట. మరోవైపు ఈసారిపార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వాళ్ళ లిస్ట్ చాంతాడంత ఉంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. జూబ్లీహిల్స్ కమలం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వాళ్ళలో కొందరైతే గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేస్‌లో అరడజన్‌కు పైగా మహిళా నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన జూటూరు కీర్తి రెడ్డి ఈసారి నాకో ఛాన్స్ అంటున్నారట. అందుకు తగ్గట్టే ఆమె నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు కూడా. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ కూడా సీటు ట్రయల్స్‌లో ఉన్నారు. తనకు సామాజికవర్గం కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారట ఆమె.ఇక మరో మహిళా నేత ఆకుల విజయ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నట్టు సమాచారం. పార్టీకి చెందిన కొందరు పెద్ద నేతలతో కూడా రికమండ్ చేయించుకుంటున్నారట ఆమె. ఆ నేతలు అభిప్రాయ సేకరణ కమిటీ ముందు తమ మనసులో మాట చెప్పేసినట్టు తెలుస్తోంది. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయిన మాధవీలత కూడా టికెట్ రేస్‌లోకి వచ్చేశారట. ఆమె తనకున్న పరిచయాలతో ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ శ్రేణులు. రీసెంట్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిశారు జయసుధ. దీంతో ఆమె పేరు కూడా జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది.ఇక బండారు దత్తాత్రేయ కూతురు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి పేరు కూడా వినిపిస్తోంది. విజయలక్ష్మి పేరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ వినిపించింది సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక సీట్ నుండి ఆమె పోటీ చేయవచ్చన్న ప్రచారం జరిగినా సాధ్యపడలేదు. ఇక గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి కూడా పార్టీ అడిగితే పోటీకి సిద్ధమని అంటున్నారట. ఈ రకంగా జూబ్లీహిల్స్ కోసం తెలంగాణ బీజేపీలో మహిళా నేతలు మేమంటే మేమంటూ పోటీలు పడుతున్నారు. ఎవరికంటే ఏం తక్కువ కాదంటూ సీరియస్ ట్రల్స్‌లో ఉన్నారట. దీంతో పార్టీ అధిష్టానం ఎవరివైపు మొగ్గుకతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది.



## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన
# మంత్రులు ఉత్తమ్, సీతక్క



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి): నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు హన్మకొండ నివాసం నందు రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) , ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత హన్మకొండ విచ్చేస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల...

మిగతా 3లో...

# ఆర్టీసీ చార్జీల పెంపు సరి కాదు

**చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలి**

**సామాన్య ప్రజలపై ఆర్టిసి చార్జీల మోత**

**ఎం సి పి ఐ (యు) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**



**చెన్నారావుపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం కేంద్రంలో ఎం సి పి ఐ యు చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ చార్జీలను తక్షణమే తగ్గించాలని సామాన్య ప్రజల కి అందుబాటులో లేని విధంగా ఉన్నాయని అన్నారు రాష్ట్రంలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టలాడుతుంటే సామాన్య ప్రజలపై చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా మరోవైపు ఇలా పన్నుల భారాన్ని మోపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు . వెంటనే ఈ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# మండలంలో పలు వివాహాలకు హాజరైన

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లవెల్లి/ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నల్లబెల్లి గ్రామానికి చెందిన పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న పెద్ది స్వరూప-రాయపు రెడ్డి దంపతుల కుమారుడు గణేష్ రెడ-అనిత వివాహం ఊకల్ రోడ్ వద్ద ఉన్న పద్మవతి గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో సుసంస్కృతమైన ఆత్మీయ సంభాషణ జరిపారు.అలాగే దస్తగిరి పల్లి గ్రామానికి చెందిన హెూం గార్డు పులి కవిత %-% సురేష్ గౌడ్ దంపతుల కుమార్తె సాత్విక-రాజేష్ గౌడ్ ల వివాహం నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్లో జరగగా, ఈ సందర్భంగా నల్లబెల్లి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాలకు నల్లబెల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జి మామిళ్ల మోహన్ రెడ్డి, నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, దస్తగిరిపల్లి గ్రామ అధ్యక్షుడు భాషబోయిన రాజు, మాజీ సర్పంచులు లావుడ్య తిరుపతి, ఊరటి అమరేందర్, గూబ రాజు, మాజీ ఎంపీటీసీలు నూటెంకి సూరయ్య, సపావత్ దేవ్, నాగెల్లి ప్రకాష్ తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన

**భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** శనివారం రోజు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి మరణించిన సందర్భంగాహన్మకొండలోని తమ నివాసంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాధవ రెడ్డి తల్లి చిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పించినారు. మంత్రి వెంట భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు మహబూబాద్ శాసన సభ్యులు రామచంద్ర నాయక్ మహబూబ్బాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బలరామ్ నాయక్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ

**- ఉత్సవ విజయవంతానికి ప్రభుత్వ సహకారం అందించండి**

**- మంత్రిని కోరిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**
దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట కుడా మైదానంలో జరుగు నరకాసుర వధ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుటకు ప్రభుత్వం నుండి అన్ని విధాల ఏర్పాట్లు చేయిస్తానని మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి స్వగృహంలో ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆనందం కలిగించడానికి తగు ఏర్పాట్ల విషయంపై వినతిపత్రం ఇచ్చి 19వ తారీఖున జరుగు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని శాలువా కప్పిపూల మొక్కను అందజేసి ఆహ్వాన పత్రమును అందజేశారు. ఉర్సుగుట్ట ద్ద జరుగు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్ల విషయంపై జిల్లా కలెక్టర్ కి, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పెద్ద ఎత్తున బందోబస్తుఏర్పాట్లకుకమిషనర్ఆఫ్‌పోలీస్(సిపి)కుతెలియపరుస్తానని మంత్రి కొండ సురేఖ తెలిపినారు. వినతి పత్రం ఇచ్చి ఆహ్వానించిన వారిలో నరకాసురవద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి, దూడ బాల కొమురెల్లి, సహాయ కార్యదర్శి వనం కుమార్, శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులు అన్న కుమారస్వామి, టం టం నరసింహ, ఆర్గనైజర్ ఆవునూరి ఐలేశం, సభ్యులు మరుపల్ల శివ, గౌడ రాము, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ ఉన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

**కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం బీసీ రిజర్వేషన్ల మోసం తేటతెల్లమైంది**

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42% శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి**




**చేన్నరావుపేట అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తుంది కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని చెప్పారు ఈ సమావేశంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ . సొసైటీ చైర్మన్ మురహరి రవి. మండల నాయకులు తూటి శ్రీను. మాజీ సర్పంచ్ కుందే మల్లయ్య. హంస విజయరామ రాజు. ములక సాంబయ్య కవి.గట్ల రాంబాబు.మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ . కార్యదర్శి గుర్రం రవి. కందికొండ విజయ్. మేడబోయిన కుమార్ స్వామి. బాబురావు. మాజీ ప్రజా ప్రతినిధులు ,మాజీ సర్పంచ్లు, బీసీ నాయకులు. కుల సంఘ నాయకులు. సారంగం. రాంచంద్రు. శ్రీను. సాంబయ్య .సురేందర్. తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం భద్రగిరి ప్రదక్షిణలో శ్రీ రామ హనుమ భక్తులు పాల్గొనాలి

**శ్రీరామదాసు భక్తమండలి వ్యవస్థాపకులు**

**రామదాసు తిరుపతి**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 11:**
భద్రాచలం భద్రగిరి ప్రదక్షిణలో శ్రీ రామ హనుమ భక్తులు పాల్గొనాలని శ్రీరామదాసు భక్తమండలి వ్యవస్థాపకులు రామదాసు తిరుపతి అన్నారు గణపురం మండలం చెల్పూర్ లో శనివారం రామదాసు తిరుపతి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణ ఆత్మ ప్రదక్షణ విగ్రహ ప్రదక్షణ, క్షేత్ర ప్రదక్షణ, గిరి ప్రదక్షణ ప్రత్యేకమైనవని గిరి ప్రదక్షణ ఉత్తమమైనదని పండితులు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈనెల తేది 14 మంగళవారం శ్రీరామచంద్రుని జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన సాక్షాత్తు ఆ సీతారామ చంద్రుడు నడయాడిన భద్రాచల సీతారామచంద్ర స్వామి పుణ్యక్షేత్రం భద్రాచలంలో భక్త రామదాసు కంచర్ల గోపన్న బాటలో నడుస్తూ రామనామ వ్యాప్తికి కృషి చేస్తున్న భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతుల ఆధ్వర్యంలో భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడెం వారి ద్వారా భద్రగిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరగనుందని ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రులు ఉత్తమ్, సీతక్క



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు హన్మకొండ నివాసం నందు రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క ) , ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత హన్మకొండ విచ్చేస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మడికొండ నందు కండువా కప్పి నన్ను స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు. అనంతరం దొంతి మాధవ రెడ్డి నివాసం నందు బనకచర్ల కాళేశ్వరం ప్రాజెక్టు మీద మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు పరికి రత్నం

**నల్లబెల్లి /అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి ఘటనను ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల శాఖ అధ్యక్షుడు పరికిరత్నం తీవ్రంగా ఖండించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పరికిరత్నం మాట్లాడుతూ, న్యాయమూర్తిపై దాడి చేసిన బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృఢమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 13న కలెక్టరేట్ వద్ద, 15న తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించనున్నట్లు



తెలిపారు. సమావేశంలో దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టేను నిరసిస్తూ 14న తెలంగాణ బంద్‌కు మద్దతు

### ఆర్. కృష్ణయ్యను కలసిన జనగామ బీసీ నేత పండుగ హరీష్ ముదిరాజ్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 ( ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను తీవ్రంగా నిరసిస్తూ, బీసీ సంక్షేమ యువజన విభాగం జనగామ జిల్లా తరఫున ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు తెలంగాణ బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ ప్రకటించారు. హరీష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యాలయంలో బీసీ నాయకుడు ఆర్. కృష్ణయ్యను కలసి, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు వ్యతిరేకంగా జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి జనగాం జిల్లా తరఫున మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల విమర్శించారు. బీసీ హక్కులు, రిజర్వేషన్ల రక్షణ కోసం అన్ని బీసీ సంఘాలు, నాయకులు, యువత ఒక్కటై మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. జనగాం జిల్లా వ్యాప్తంగా బంద్ విజయవంతం చేయడానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామిక వర్గాలు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.

# తరిగొప్పులలో ఎటిఎం లేక ఇబ్బందులు




**తరిగొప్పుల అక్టోబర్ 11 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో ఎటిఎం సెంటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా డబ్బు అవసరం అయినప్పుడు ఇంటర్నెట్ సెంటర్‌ల ద్వారా మాత్రమే డబ్బు తీసుకోవాల్సి వస్తోంది. అయితే ఆ సెంటర్‌లలో ప్రతి 1000 రూపాయలకు 30 రూపాయలు వరకు కమీషన్ తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న మొత్తాలకైనా అధిక చార్జీలు వేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు తరిగొప్పుల మండల కేంద్రంలో తక్షణమే బ్యాంకు ఎటిఎం సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

### -బిజెపి మరల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు


**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే



కారణం అని వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆరోపించారు. శనివారం గణపురం లో ఆయన మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు తెలిపారు చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే ఈరోజు ఓబీసీలు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణమని తెలిపారు బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయపరమైన లొసుగులను సరి చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. మధ్యప్రదేశ్లో 57% రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడుతుందని కాబట్టి బిజెపి రిజర్వేషన్లకు మద్దతుగా నిలుస్తుందని వివరించారు కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కేవలం ఓట్ల కోసం రాజకీయ స్వలాభం కోసం బీసీలకు అన్యాయం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలే లేదన్నారు కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల వారి సాధికారత పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు.

# మాజీ సర్పంచు ను పరామర్శించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీ టీచర్ల వార్షికోత్సవ సంబురాలు

**చెన్నారావుపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం,డీఎస్సీ 2024 లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకం అయి,చెన్నారావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తూ,ఏడాది సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా, స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో,మండల విద్యాశాధికారిని బైరి. సరళ ఆధ్వర్యంలో, చెన్నారావుపేట మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు.పాపమ్మ, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు.ప్రభాకర్ రావు ల సమక్షంలో.ఘనంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుతూ సంబురాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల విధాశాధికారిని.బైరి.సరళ మాట్లాడుతూ.నూతన ఉపాద్యాయులు గత సంవత్సర కాలం నుండి విద్యాబోధనలో సీనియర్ ఉపాధ్యాయులతో కలిసి విద్యాప్రమాణాలు కాపాడుతూ, చురుకైన పాత్ర వహించి, ఎంతో ఉత్సాహంగా పని చేస్తున్నందుకు అందరినీ అభినందించడం జరిగింది, ఇలాగే మీ సర్వీస్ చివరి వరకు ఇదే అంకిత భావంతో పని చేసి,విద్యార్థులను తీర్చి దిదిద్దుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తూ, మీ పాఠశాలలకు, మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నూతన ఉపాద్యాయులు బొమ్మెర సతీష్, జక్కుల.అశోక్, అంబటి.అక్షయ, వనిత, మహేష్ ,రాజు,పరమేశ్వర్, మధుబాబు,శ్వేత శ్రీ తదితరులు మరియు మండల ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించిన మెరినా

**. ఫీజు భారంతో అయోమయం, దాతల సాయం కోరుతోంది"**

**.వైద్య విద్య కళాశాల ఫీజు కోసం దాతల సహాయం కోసం విద్యార్థిని ఎదురు చూపు**



**లితగిగొప్పుల అక్టోబర్ 11 ప్రజాజ్యోతి :** బొంతగట్టు నాగారం చదువుల తల్లికి పేదరికం అడ్డొచ్చింది నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి సర్కార్, ప్రభుత్వ బడుల్లోనే చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా మెడికల్ కళాశాలలో ఫీజు కట్టడానికి డబ్బులు లేక అయోమయంలో పడింది ఎవరైనా దాతలు తనకు సహకారం అందించాలని వేడుకుంటున్నదిజనగామ జిల్లా తరీగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు మెరినా కష్ట పడి చదువుకొని హైదరాబాద్ పఠాన్ చెరువు మహేశ్వర మెడికల్ కళాశాల లో సీటు సాధించింది మెరినా తండ్రి కనకయ్య స్థానికంగా కూలి నాలి పనులు చేసుకుంటూన్నాడు తల్లి లక్ష్మి అనారోగ్యం తో మరణించింది తండ్రి కనకయ్య వృద్ధుడు అయినప్పటికి చేతనైనా చిన్న చిన్న కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కుతురు మెరినా ను చదివిస్తున్నాడు.మెరినా పదో తరగతి వరకు ఎంజేపీబీసీ మహాత్మా జ్యోతి రావు పూలె పెంబర్తి గ్రామం లో ఉన్నత పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్ మీడియట్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ మడికొండ లో చదువు కొని 967 మార్కులతో ఇంటర్లో ఉత్తీర్ణత సాధించింది నీట్లో మంచి ర్యాంక్ రావడంతో మెడికల్ కౌన్సెలింగ్లో పఠాన్ చెరువు మహేశ్వర వైద్య కళాశాలలో సీటు లభించింది.మెడికల్ కళాశాల ఫీజుకు హాస్టల్ ఫీజు ఇతర ఖర్చులు చాలా డబ్బులు అవసరం ఉన్నది తమది నిరు పేద కుటుంబం, రేకుల రూములోనే తన తండ్రి తో కలిసి నివసిస్తున్నానని అని మెడికల్ కోర్సు పూర్తి చేయడానికి డబ్బులు లేవని ఎవరైనా దాతలు ఆదుకొని తన వైద్య చదువుకు సహకారం అందించాలని మెరినా కోరుతున్నది .మెడికల్ కోర్సు పూర్తి అయ్యాక పేదలకు సేవలందించడమే లక్ష్యంగా వైద్య వృత్తిని ఎంచుకున్నట్లు మెరినా చెబుతున్నది.దాతలు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 9652409042 ఈ నంబర్ లొ సంప్రదించాల్సిందిగా కోరారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన ఉద్యమ నాయకులు

**మంతెన మణికుమార్ పండుగ నరేష్**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 ( ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా 10వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా ఆస్పత్రిలో శనివారం రక్తదానం చేసిన జనగామ జిల్లా ఉద్యమ నాయకులు మంతెన మణికుమార్ పండుగ నరేష్. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న జనగామ జిల్లా పదవ ఆవిర్భావ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ నాయకుడు మంతెన మణికుమార్, పండుగ నరేష్ ను అభినందించారు. జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ వద్ద జరిగిన పదవ జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ నాయకుడు మంతెన మణికుమార్ మాట్లాడుతు పది సంవత్సరాలు జనగామ జిల్లా ఆవిర్భవించి ఇంకా ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలలో సముచిత స్థానం కల్పించాలని, జనగామ జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జనగామలో పరిశ్రమలు, విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, జనగామ అభివృద్ధిపై కలిసికట్టుగా అధికార పక్షం ప్రతిపక్షంతో అధికారులతో మమేకమై జనగామ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమకాలంలో తోటి ఉద్యమకారులు వివిధ కారణాలతో చనిపోయిన వారిని స్మరించుకున్నారు. వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి, చిక్కుడు నాగేష్, బింగి నరసింహులు, గొల్లూరి చందు, దాసరి క్రాంతి, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, ఎస్ శ్రీశైలం, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన జర్మనీ దేశస్తులు



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగుజిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలో ఉన్న ప్రపంచ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని జర్మనీ దేశానికిచెందిన డానియల్,ఒలివ,సైనియాల శనివారం సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గైడ్ విజయ్ కుమార్ ద్వార రామప్ప చరిత్ర,శిల్పకళా నైపుణ్యం గూర్చి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రామప్ప దేవాలయం చాలా బాగుందని శిల్పకళా నైపుణ్యం అద్భుతం అని కొనియాడారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేశారు.

**రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ డిజిపి** :సుప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి(జేవి)రాములు శనివారం సందర్శించారు. కాగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు సాదరంగా ఆహ్వానించి వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ డిజిపి రాములును వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శాలువాతో సత్క రించగా.ఆలయ గైడ్ విజయ్ కుమార్ రామప్ప ఆలయ చరిత్ర,శిల్పకళా వైభవం గూర్చి వివరించారు.



# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథక ప్రారంభోత్సవం వీక్షించిన

**పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 ( ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులు మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభమైన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పతక ప్రారంభోత్సవానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై వీక్షించారు, ఈ సందర్భంగా కార్యక్రమ వీక్షణ అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం తో రైతులకు ఎటువంటి ఉపయోగం లేవని సృష్టించేశారు. కొత్తగా ఈ పథకం పేరుతో ఉన్న పథకాలకు నిధులు కలిపి చూపిస్తున్నారని విమర్శించారు. ఈ పథకానికి 24 వేల కోట్ల రూపాయలు కేటాయింపు ఉందని, చెప్తున్నారు కానీ అది కొత్తగా కేటాయించింది కాదు అని అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన పేరుతో ఇప్పటివరకు 3 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చారని కేంద్రం చెబుతున్న రైతుల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదు అన్నారు. ఒక తెలంగాణ మాత్రమే దేశంలో రైతు కోసం రైతు బంధు పథకం ప్రకటించిందని 72 లక్షల మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేసిందని, ఆ ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుందని, అది టిఆర్ఎస్ పార్టీ ఘనత అని గర్వంగా చెప్పన్న అన్నారు. రైతు సంక్షేమం అంటే మాటల్లో కాదు చేతుల్లో చూపించే నాయకుడు కెసిఆర్ అని అన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధికై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్పలో కొనసాగుతున్న హెరిటేజ్ క్యాంపెయిన్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో హెరిటేజ్ క్యాంపెయిన్ కొనసాగుతోంది.హెరిటేజ్ క్యాంపెయిన్ లో భాగంగా శనివారం ఉదయం యోగ తరగతులు నిర్వహించారు. తర్వాత ప్రొఫెసర్ పాండు రంగారావు రినవేషన్ అండ్ రెస్టోరేషన్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్ క్లాస్ తీసుకున్నారు.తర్వాత ప్రొఫెసర్ వి.రమణమూర్తి ఎన్ఐటి ప్రొఫెసర్ సివిల్ ఇంజనీరింగ్ హస్పెట్స్ ఇన్ హెరిటేజ్ మెంట్మెంట్స్ అనే అంశం మీద క్లాస్ తీసుకున్నారు.తర్వాత టూరిజం డెవలప్మెంట్ ఇన్ తెలంగాణ అనే అంశం మీద అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ క్లాస్ తీసుకున్నారు.తర్వాత వాలంటీర్స్ అందరూ రామప్ప దేవాలయంలో పేరిణి రంజిత్ కుమార్ గజ్జెల బృందం వారిచే పేరిణి నృత్యం,పేరిణి లాస్యం ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను వాలంటీర్స్,జర్మనీకి చెందిన ఆరుగురు విదేశీయులు, రామప్ప టెంపుల్ కు వచ్చిన టూరిస్టులందరూ నృత్యాన్ని చూసి బాగా ఎంజాయ్ చేశారు.



# సిజెఐ గవాయ్ పై దాడికి నిరసనగా ఈనెల 13న చలో కలెక్టరేట్

- వందలాది మంది ప్రజా నాయకులతో ముట్టడి చేయండి
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ఉద్యమాలకు సిద్ధపడదాం
- ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జి చాతల్ల రమేష్ మాదిగ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా ఉద్యమాలకు సిద్ధపడాలని, ఈనెల 13న చలో కలెక్టరేట్ వందలాది మంది ప్రజా నాయకులతో ముట్టడి చేయాలని ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జి చాతల్ల రమేష్ మాదిగ, మాదిగ దండోర జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య పిలుపునిచ్చారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలకేంద్రంలో కల్లెపల్లి రమేష్ మాదిగ ఇంటి ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి,మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జి చాతల్ల రమేష్ మాదిగ, మాదిగ దండోర జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య మాదిగలు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశ అత్యున్నత న్యాయస్థాన మైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ములుగు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నల్లజెండాలతో నిరసన చేయాలని అదేవిధంగా ఈనెల 13 సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో నిరసన ప్రదర్శనతో పాటు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 17న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేస్తూ అనంతరం తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలి.ములుగు జిల్లాలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేస్తూ ఈనెల 22న రాష్ట్ర రాజధాని చలో హైదరాబాద్ కు ములుగు జిల్లా నుండి వేలాది మంది భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే మేధావులు, ప్రజలకు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ దండోర జాతీయ నాయకుడు,దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ, విహెచ్ పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇంచార్జి మంచోజు చంద్రమౌళి మహాజన్.ములుగు జెడి మల్లంపల్లి మండలాల ఇంచార్జి కల్లెపెల్లి రమేష్ మాదిగ,వాజేడు నూగూరు వెంకటాపురం మండలాల ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి రవీందర్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, జిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు నరాల సమ్మిరెడ్డి, వృద్ధుల సంక్షేమ హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సామ అప్పిరెడ్డి,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు ప్రభుదాస్ మాదిగ, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ, మండలనాయకులు సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఏటూరునాగారం మండల అధికార ప్రతినిధి పరికి నరసింహారావు మాదిగ, మండల నాయకులు పరికి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

-గంజాయి విక్రయించిన, సేవించిన, కఠినమైన కేసులు నమోదు-జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్11 ( ప్రజాజ్యోతి) :** యువత మత్తుకు అలవాటు పడవద్దని ప్రశాంత జీవితం అనుభవించడమే మంచిదని జనగామ డిసిపి రాజమహేందర్ నాయక్ అన్నారు. శనివారం సీఐ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో యువత తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరాలంటే యువత మత్తుకు సంబంధించినవి తీసుకోవద్దని చెడు మార్గం ఎంచుకోవద్దని మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, గంజాయి విక్రయించిన, సేవించిన, కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో చెడును ఎదిరించి మంచిని ప్రోత్సహించాలని, శాంతిభద్రతలు కూడా సక్రమంగా ఉంటాయని ప్రతి పౌరుడు గుర్తించాలని అన్నారు. సమయపాలన లేకుండా పోలీసులు సేవలు అందించటానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలు చెడు దారుల ప్రయాణించకుండా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి నితిన్ చేతన్, రాజేష్, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున వివర్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిప్యూటీ కలెక్టర్



**దామెర, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై ప్రస్తుతం మెదక్ లో విధులు నిర్వహిస్తున్న దామెర మండలంలోని ఊరుగొండ గ్రామ వాసి అయినటువంటి మహమ్మద్ అహ్మద్ శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ అహ్మద్ ను అభినందించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుచున్నారు. దామెర మండల వాసి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికవటం మండల ప్రజల అదృష్టం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, ఊరుగొండ మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, తక్కళ్లపాడు మాజీ సర్పంచ్ బింగి రాజేందర్, దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ విద్యార్థుల మానవతా సేవా కార్యక్రమం

'ప్లేట్ నింపండి - చిరునవ్వు పంచుకోండి'



**హసన్‌పర్తి, అక్టోబర్-11 (ప్రజాజ్యోతి):** సమాజ సేవ, కరుణతో నిండిన మానవతావిలువలను పతిబింబించేలా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్) విద్యార్థులు ఒక స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యంలో హ్యుమానిటీ క్లబ్ ఏర్పాటు చేసిన 'ప్లేట్ నింపండి- చిరునవ్వు పంచుకోండి' అనే ఆహార విరాళ కార్యక్రమం హృదయాలను కదిలించింది.ఈ కార్యక్రమాన్ని పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ పి. కృష్ణారెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఇ. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి ఈ సద్భావ చొరవను అభినందించారు. హనుమకొండ, కాజీపేట, వరంగల్ నగరాల పరిధిలో పేదవారికి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేస్తూ ఆకలి నివారణతో పాటు సానుభూతి సందేశాన్ని విద్యార్థులు పంచారు.ఈ సందర్భంగా విద్యార్థి వ్యవహారాల డీన్, ఈసీఐఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీలత మాట్లాడుతూ, "యువతలో మానవతా భావన, సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. విద్యా సంస్థలు విద్యార్థుల్లో సేవా భావనను రగిలిస్తే సమాజ మార్పుకు మార్గం సుగమమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. నర్సింహారావు, పి.ఆర్.ఒ. డాక్టర్ డి. ప్రభాకరాచారి, హ్యుమానిటీ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, విద్యార్థి నాయకులు పి. వైష్ణవి రెడ్డి (అధ్యక్షురాలు), ఎ. వివేక్ రెడ్డి (ఉపాధ్యక్షుడు), టి. అక్షిత్ పటేల్, మొహమ్మద్ సమీద్, బి. తరుణ్ (జాయింట్ సెక్రటరీలు) తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు స్వయంగా ఆహారాన్ని సిద్ధం చేసి, ప్యాకింగ్ చేసి, పేద కుటుంబాలకు అందించారు. సేవలో ఆనందం ఉందని, మానవత్వమే నిజమైన విద్య అని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# మనస్తాపానికి గురై బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**ఎల్కతుర్తి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల కీర్తన (19) అనే బీటెక్ విద్యార్థిని చదువు ఒత్తిడిని తట్టుకోలేక మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే, కీర్తన జేఎన్టీయూ వనపర్తి కళాశాలలో బీటెక్ సిఎస్ఈ ఫస్ట్ ఇయర్ చదువులో ఇబ్బందులు ఎదురవ్వడం, కాలేజీలో పరిచయస్తులు లేకపోవడం వల్ల మానసిక ఆందోళనకు గురైందని కుటుంబ సభ్యులు తెలిపారు. గత నెల రోజుల క్రితం తండ్రి కృష్ణాకర్ ఆమెకు ధైర్యం చెప్పి ట్రాన్సర్ సర్టిఫికెట్ తీసుకువచ్చి స్థానికంగా మంచి కాలేజీలో జాయిన్ చేయాలని నిర్ణయించారు.అయితే, మానసికంగా బాధపడుతున్న కీర్తన అక్టోబర్ 10న మధ్యాహ్నం తండ్రి ఇంటికి వచ్చిన సమయంలో తలుపులు లోపల నుండి వేసుకొని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు స్థానిక వైద్యుడిని పిలిపించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు.కీర్తన తండ్రి జేరిపోతుల కృష్ణాకర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ,నా కూతురు చదవలేకపోతున్నానని, ఇంట్లో ఉండలేకపోతున్నానని బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని చనిపోయింది. ఈ మరణంపై ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదు అని పేర్కొన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రైతులు పత్తిని దళారులకు అమ్మవద్దు

# సీసీఐ లో మద్దతు ధరకు అమ్ముకోవాలి

ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి



**ఎల్కతుర్తి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో రైతులు పత్తిని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా సిసిఐ కి మద్దతు ధర క్వింటాల్ కు 8110 కు అమ్ముకొని లాభపడాలని ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ఈ సందర్భంగా తెలియజేశారు. సంతాజి మాట్లాడుతూ, ఎన్నో కష్టాలను భరించి సాగు చేసిన పత్తిని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా సీసీఐకి మద్దతు ధరకు అమ్ముకోవాలని వారు రైతులను కోరారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**దామెర, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. శనివారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ముగ్గుపోసి, ముదిరాజు కులస్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బండారి రాజయ్య, వీరస్వామి, నీరటి లింగయ్య, వీరమల్లు, నిమ్మల ప్రభాకర్, బండారి రవి, బండారి ప్రవీణ్, బండారి ప్రదీప్, నీరటి రాజు, బండారి రంజిత్, హేమంత్ దత్త, గుండ



రాజు, తక్కలపల్లి కృష్ణ, కొత్తగట్టు రాజు, నీరటి రవి, రాజు, సురేష్, రాఘవ, శ్రీనివాస్, వెంకటేష్, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 1.86 కోట్ల విలువైన వరి ధాన్యం సేకరణలో భారీ స్కాం

**ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు కలిసి కల్పిత రైతులను సృష్టించి, ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించడానికి కుట్ర,**

**శాయంపేట అక్టోబర్11 ప్రజాజ్యోతి :**
శాయంపేట, కాట్రపల్లి గ్రామంలో రైతుల వరి ధాన్యం సేకరణలో అవకతవకలు జరిగాయంటూ, విశ్వసనీయ సమాచార ఆధారంగా సివి, ఈవో పర్యవేక్షణ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ విచారణ జరిపి, ఈటీఎఫ్ ద్వారా నిర్వహించబడిన టీం ఫోర్త్ క్రింద సూచనల మేరకు సివిల్ కమిషనర్ విచారించడంతో పెద్ద ఎత్తున ఐకెపి అక్రమాలు వరి ధాన్యం సేకరణలో భారీ మోసం జరిగిందంటూ బయటపెట్టింది. ఈ వారి ధాన్యం సేకరణ మోసంలో అధికారులు, ప్రైవేటు వ్యక్తులు కలిసి 12మంది కల్పిత రైతులను సృష్టించి ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించడానికి కుట్ర పన్నారని తెలిపింది. కాగితంపై వరి ధాన్యం తరలింపునకు అనుకరించడానికి నకిలీ ట్రక్ చీట్ లను టోకెన్ పుస్తకాలను తయారు చేశారు. ధాన్యం సేకరణ రైస్ మిల్లుకు రవాణాను చూపించడానికి రికార్డులను తారుమారు చేశారు. దీంతో కార్పొరేషన్ నుండి మోసపూరిత చెల్లింపులు జరిగాయి. కల్పిత రైతులు ఫాల్స్ ల్యాండ్ ఏరియా జోడించబడి తప్పుడు వరి చూపించారు. మోసపూరిత క్లెయిమ్ చేసి బోనస్ మొత్తాన్ని తీసుకునేందుకు ప్రయత్నించారు. రవాణా కాంట్రాక్టర్ శ్రీ సుధతి రాజేశ్వరరావు ధాన్యాన్ని భౌతికంగా రవాణా చేయకుండానే 27 ట్రక్ చిట్ లను రవాణా చార్జీలను క్లెయిమ్ చేశారు.
రిజిస్టర్డ్ రైతులు (పిపిసి) సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సంబంధిత అధికారులు వాటాదారులు వంటి ఆదీకృత సిబ్బందికి మాత్రమే , కార్యాచరణలో భాగంగా ప్రాంతాలకు ప్రవేశం కల్పించేలా తగిన చర్యల తో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సామాన్లు పంపింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించబడుతున్నాయని తెలిపింది. 12 మంది కల్పిత రైతులకు సంబంధించి ఇకపై బోనస్ చెల్లింపులను నిలిపివేయాలని సూచనలు జారీ చేశారు. మోసపూరితంగా జోడించిన భూమి వివరాలను (ఓపీఎంఎస్) పోర్టల్ నుండి తొలగించాలని ఆదేశించారు. భారతీయ న్యాయవ్యవస్థ సత్యంలో నిబంధన ప్రకారం ఇందులో పాల్గొన్న వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయబడింది. తప్పుగా క్లీన్ చేయబడిన నిధులు మరియు రవాణా చార్జీలు 1.86 కోట్ల కు పైగా ఉండడంతో వాటిని తిరిగి చెల్లించాలని తెలిపింది.

1. బండ లలిత (ఓపీఎంఎస్) లో నకీలీలను ఎంటర్ చేయడానికి సులభ తరం చేసి మధ్యవర్తిగా వ్యవహరించింది.
2. వాంకుడోత్ చరణ్ వ్యవసాయ అధికారుల లాగిన్ ను దొంగలించి
(ఓపిఎంఎస్) పోర్టల్ లోకి ప్రవేశించిన ప్రైవేట్ ట్యాబ్ ఆపరేటర్ గా వ్యవహరించాడు.
3. బి హైమావతి అనధికార వ్యక్తులు, తన అధికారిక ట్యాబును ఉపయోగించడానికి అనుమతించిన ఐకెపి శాంపేట (పిసిసి) ఇన్చార్జ్.
4. అనిత ఐకెపి కాట్రపల్లి, (పీపీసి) ఇంచార్జ్. చట్ట విరుద్ధ కార్యకలాపాల కోసం తన పరికరాన్ని అప్పగించింది.
5. వ్యవసాయ అధికారులు గంగా జమున, అర్చన, సుప్రియ లాగిన్ ఆధారాలు పంచుకోవడంతో ధ్రువీకరణ నిబంధనలను దాటవేయడంతో నిర్లక్ష్యంగా, కుట్రపూరితంగా ఉన్నట్లు కనుగొనబడింది.

**ప్రధాన సూత్రధారి**

కమలాపూర్ మండలంలోని మెస్సర్స్ సాంబశివ మినీ మాడ్రన్ రైస్ మిల్లు యజమాని, బెజ్జంకి శ్రీనివాస్ ఈ మోసానికి ప్రధాన సూత్రధారని దర్యాప్తులో తేలింది.తన కుటుంబ సభ్యులు, మధ్యవర్తులు, కొంతమంది వ్యవసాయ అధికారులతో కుమ్మక్కై, మోసపూరితంగా 12మంది కల్పిత రైతులను సృష్టించి, 1.86 కోట్ల కు తెరలేపాడు.

# చెల్పూర్ వద్ద రోడ్డు ప్రమాదం

**- ఆటోను ఢీ కొట్టిన స్కార్పియో వాహనం - ఆటో డ్రైవర్ కు గాయాలు తప్పిన ప్రమాదం**







**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 11**

గణపురం మండలంలోని చెల్పూర్ లో శనివారం ఉదయం ఆటోను స్కార్పియో వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. మండలంలోని చెల్పూర్ శివారు కుందయ్యపల్లి గ్రామానికి చెందిన కుమార్ వాహనాన్ని అతివేగంగా వచ్చి స్కార్పియో వాహనం బలంగా ఢీకొట్టడంతో ఆటో రోడ్డు దిగి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందారు. ప్రమాద ఘటనపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# మృతుడికి ఏనుగు మనోహర్ రెడ్డినివాళి



**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):**వేములవాడ పట్టణంలోని బాలానగర్ లో అనారోగ్యంతో మరణించిన తిరుమల్ రెడ్డి విజయ్ రెడ్డి భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డినివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, రాయపు రెడ్డి, థామస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి ,యాశ్వంత్ రెడ్డి ,గుడిసె దేవరాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ మల్లారెడ్డిని

**కేకే మహేందర్ రెడ్డి పరామర్శ**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన వంగ మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు .ఆయనను శనివారము రోజు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి హరిదాస్ నగర్ లో ఆయన స్వగృహంలో పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు .ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ,ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల అధ్యక్షులు హమీద్, ఎలా బాల్రెడ్డి ,జిల్లా నాయకులు రోడ్డరామచంద్రం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండే శీను, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కదిర శ్రీనివాసుల, రవి , గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాం ,చెరుకు ఎల్లయ్య ,తదితరులు ఉన్నారు.



# సీజెపై జరిగిన దాడికి వ్యతిరేఖంగా ఎమ్మార్పీఎస్ నిరసన

**-రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్**

**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి అధ్యక్షతన శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, బీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినందుకు ఒర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు, న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ పోలీస్ యంత్రాంగం వెంటనే అరెస్టు చేసి కుట్ర చేసిన (శక్తులు) వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడిని ఖండిస్తూ నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ప్రజాస్వామ్య వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వారు, కులమతాలకతీతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, ఖానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ఎలగందుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి లచ్చన్న, విహెచ్పిఎస్ మండల కన్వీనర్ గుడిసె మనోజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, సామల ప్రతాప్ మాదిగ, నేదురి బాబు మాదిగ, బొడ్డు బాబు మాదిగ, నేదురి నర్సయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు లక్కే మధు మాదిగ, కట్కూరి దినాకర్ మాదిగ, కొట్టెపెల్లి మహేష్ మాదిగ, జింక శ్రీనివాస్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

